www.prajasakti.com
ప్రజాశక్తి
సోమవారం 4 మార్చి 2024
5
చిత్తూరు




ఎంఎస్ఎంఈ సర్వేను ప్రారంభించాలి

అధికారులకు జాయింట్ కలెక్టర్ ఆదేశం

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: సూక్ష్మ, చిన్న , మధ్య తరహా పరిశ్రమల ఎంఎస్ఎంఇ సర్వేను వెంటనే ప్రారంభించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు, ఎంపీడీఓ, మునిసిపల్ కమిషనర్ లను ఆదేశించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదివారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా ఎంపీడీఓ, మునిసిపల్ కమిషనర్‌లతో మాట్లాడుతూ ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు, వార్డు ఆమ్నెటీస్ సెక్రెటరీ లతో జిల్లాలో దాదాపు 60 వేల ఎంఎల్ఎంఇ ఎంటర్ ప్రైజెస్ సర్వేలను ఈనెల 25 వ తేదీ పూర్తి చేయాలని ఆదేశించారు. ఎంపీడీఓలు, మునిసిపల్ కమిషనర్‌లను ప్రతి రోజూ సర్వే ప్రగతి నివేదికలను జనరల్ మేనేజర్ డిఐసికి సమర్పించాలని ఆదేశించారు. సర్వే చేసేటప్పుడు ఏవైనా సందేహాల నివృత్తికి పరిశ్రమల విస్తరణ అధికారులు డి సంజీవ రాజు మొబైల్ నెంబరు 9849944553 (నగరి, పలమనేరు, కుప్పం నియోజకవర్గ మండలాలు) బి. శశిధర్ మొబైల్ నెంబరు 7093631370(చిత్తూరు, జిడి నెల్లూరు నియోజకవర్గ మండలాలు) పి. ఓబులేసు మొబైల్ నెంబర్: 8985089837 (పూతలపట్టు, పుంగనూరు నియోజకవర్గ మండలాలు)వారిని సంప్రదించాలని కోరారు. ఈ విడత లో జరిగే సర్వేలో మాన్యుఫాక్చరింగ్, సర్వీస్ తోపాటు వ్యాపార వాణిజ్య సంస్థల సర్వేను చేపడతారని తెలిపారు. ఎంఎస్ఎంఇ అసోసియేష న్‌లు, ఇతర పరిశ్రమల అసోసియేషన్‌లు, వర్తక వాణిజ్య సంఘాలు సర్వే టీంకు సహకరించి సర్వేకు అవసరమైన వివరాలు అందించి సర్వేను విజయవంతం చేయాలని కోరారు.

వేగంగా రాజకీయ సమీకరణం

- హాట్‌టాఫిక్‌గా 'చిత్తూరు'- జనసేనానిని కలిసిన ఎమ్మెల్యే శ్రీనివాసులు



ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: మరో మారు తన ఆధిపత్యాని నిరూపించుకొనేలా అధికార వైసిపి చావో రేవో తేల్చుకునేందుకు, ప్రతిపక్ష టిడిపి 2024 ఎన్నికలను ప్రతిష్టాత్మంగా తీసుకున్నాయి. ప్రతి అసెంబ్లీ స్థానంలో గెలుపు కీలకం కావడంతో ఇరు పార్టీలు అర్థ, అంగబలం ఉన్న అభ్యర్థులను ఎన్నికల బరిలోదింపుతున్నాయి. వైనాట్ 175 అంటూ జగన్‌మోహ్మన్‌రెడ్డి ఐప్యాక్ సర్వే పేరుతో సిట్టింగ్ ఎంఎల్‌ఏ మార్పునకు పూనుకోవడంతో చిత్తూరు జిల్లాలో ముగ్గురు సిట్టింగ్ ఎంఎల్‌ఏలు పార్టీ ధిక్కార స్వరం బలంగా వినిపించారు. సత్యవేడు, చిత్తూరు ఎంఎల్‌ఏలు పార్టీని విడటం పూతలపట్టు ఎంఎల్‌ఏ ఎంఎస్ బాబు పార్టీపై ఆరోపణలు చేశారు. జీడి నెల్లూరు స్థానం డిప్యూటీ సిఎం నారాయణ స్వామిని కాదని నారాయణ స్వామి కుమార్తెకు టికెట్ కన్ఫార్మ్ చేసింది.

హాట్‌టాఫిక్ గా చిత్తూరు

ఎన్నడూ లేని విధంగా చిత్తూరు అసెంబ్లీ స్థానం 2024 ఎన్నికల్లో హాట్‌టాఫిక్‌గా మారుతోంది. అధికార, ప్రతిపక్షం ఆర్థికంగా బలమైన అభ్యర్థులు ఎంసి విజయానందరెడ్డి, గురుజాల జగన్మోహన్‌ను అసెంబ్లీ బరిలో నిలిపింది. అధికార పార్టీ అభ్యర్థి ప్రకటనలో ఆలస్యం చేయకుండా ప్రకటించినా ప్రతిపక్ష టీడీపీ ఆచీతూచి గురుజాలను ఖరారు చేసింది. ఇరు పార్టీల అభ్యర్థుల ప్రచార హోరుతో చిత్తూరు అసెంబ్లీ వేడెక్కుతోంది. ఎటు చూసినా భారీ హోర్డింగులు, కటౌట్లు దర్శనం ఇస్తున్నాయి. 35 సంవత్సరాలు సుదీర్ఘ రాజకీయ అనుభం కలిగిన మాజీ ఎంఎల్‌ఏ సీకే బాబు టిడిపి అభ్యర్థికి మద్దతు పలికారు. సిట్టింగ్ ఎంఎల్‌ఏ ఆరణి శ్రీనివాసులు జనసేన తీర్థం పుచ్చుకోవడంతో చిత్తూరు అసెంబ్లీ హాట్‌టాఫిక్ మారింది. మారుతున్న సమీకరణలతో విజయం ఎవరిని వరిస్తుందో వేచిచూడాలి.

ఫ్యాను వీడి గ్లాస్ అందుకున్న ఆరణి

చివరి వరకు తనకే టికెట్ అనుకున్న సిట్టింగ్ ఎంఎల్‌ఏని మార్చి విజయానందరెడ్డికి టికెట్ కేటాయించడం పట్ల ఎంఎల్‌ఏ అనుచరులు



అధికార పార్టీ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ కార్యక్రమాలను దూరంగా వుంటున్న ఆరణి ఆదివారం హైదరాబాద్‌లో జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను కలవడం గత కొంత కాలంగా పార్టీని వీడుతారనే అను మానాలకు తెరపడింది. మరో వైపు ఆరణి శ్రీనివాసులును పార్టీ నుండి తొలగిస్తున్నట్లు వైసిపి అధిష్టానం ప్రకటించినట్లు సమాచారం. ఈ ప్రభావం చిత్తూరు నగర పాలక సంస్థ పాలక వర్గంపై పడే అవకాశమున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చనడుస్తోంది. ఆరణి శ్రీనివాసులను బలపరిచే కార్పొరేటర్లు పార్టీని వీడే అవకాశమున్నట్లు తెలుస్తోంది.

జనసేనానిని కలిసిన జంగాలపల్లి

అధికార పార్టీకి చెందిన చిత్తూరు ఎమ్మెల్యే జంగాలపల్లి శ్రీనివాసులు ఆదివారం హైదరాబాదులో జనసేన పవన్ కళ్యాణ్ తో సమావేశమయ్యారు. పవన్ కళ్యాణ్ జంగాలపల్లి శ్రీనివాసులును సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు. మంచి ముహూర్తం చూసుకొని రెండు, మూడు రోజుల్లో జనసేన లో చేరనున్నట్లు జంగాలపల్లి శ్రీనివాసులు తెలిపారు. అధికార వైసీపీకి చెందిన ముగ్గురు శాసనసభ్యులు జిల్లాలో చేజారినట్లు అయింది. సత్య వేడు శాసనసభ్యుడు ఆదిమూలం ఇప్పటికే టిడిపి కండువా కప్పుకున్నారు. పూతలపట్టు శాసనసభ్యుడు ఎమ్మెస్ బాబు అధిష్టానం మీద తిరుగుబాటు బావుటా ఎగరవేశారు. వైసిపి దళితుల వ్యతిరేక పార్టీ అంటూ ఆరోపణలు చేశారు. జిల్లాలో రెడ్లు చెప్పినట్టుగానే నడుచుకున్నానని, అయినా వ్యతిరేకత ఏమిటని ప్రశ్నించారు. ఇప్పుడు జంగాలపల్లి శ్రీనివాసులు జనసేనలో చేరడానికి సిద్ధమయ్యారు. శ్రీనివాసులను తొలుత చిత్తూరు శాసనసభ అభ్యర్థిగా మంత్రుల బృందం ప్రకటించింది. చిత్తూరు టికెట్ తనకే ఖరారు అని అనుకున్న దశలో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన విజయానంద రెడ్డికి టికెట్టు ఖరారు చేశారు. రాజ్యసభ టికెట్ ఇస్తానని జంగాలపల్లిని మభ్యపెట్టి, ఆ సీటును వేరే వారికి ఇచ్చారు. దీంతో అలక చెందిన జంగాలపల్లి శ్రీనివాసులు పార్టీ మారాలని నిర్ణయించుకున్నారు. అవమానాలు, అవహేళనలు ఎదుర్కొంటు వైసిపి లో కొనసాగడం మంచిది కాదని భావించారు. చిత్తూరు టిడిపి ఇప్పటికే తన అభ్యర్థిని ప్రకటించింది. దీంతో జంగాలపల్లి శ్రీనివాసులు జనసేనలో చేరాలని నిర్ణయం తీసుకున్నారు. వెంటనే హైదరాబాద్ వెళ్లి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ను కలిశారు. ఆయన కూడా సాధారంగా పార్టీలోకి ఆహ్వానించడంతో, రెండు మూడు రోజుల్లో జంగాలపల్లి శ్రీనివాసులు జనసేన కండువాను కప్పుకోనున్నారు.

హైకోర్టు ఆదేశాలు ధిక్కరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలి

అంగన్‌వాడీ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు వాడ గంగరాజు

ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్: కుప్పం ప్రాజెక్టులో అక్రమంగా ఇద్దరు అంగనవాడీ వర్కర్లను అధికారులు చేసిన టెర్మనేషన్ హైకోర్టు డిస్మిస్ చేసి వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఆర్డర్ ఇచ్చినా ఆర్డర్ గడవు అయిపోతున్నప్పటికీ అధికారులు స్పందించకపోవడం దారుణమని ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు)జిల్లా గౌరవాధ్యక్షులు వాడ గంగరాజు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ న్యాయమైన సమస్యలు పరిష్కారం కోసం కుప్పం ప్రాజెక్టులో అంగన్‌వాడీలు పోరాటం చేస్తుంటే వారిపై కక్ష సాధింపు చర్యలతో, రాజకీయ ఒత్తిళ్లతో సిడిపిఓ సీనియర్ అసిస్టెంట్ కలిసి ఇద్దరు అంగనవాడీ వర్కర్ల ను తొలగించారని వర్కర్లు యూనియన్ ఆధ్వర్యంలో కోర్టును ఆశ్రయించగా హైకోర్టు అధికారులు ఇచ్చిన టెర్మినేషన్ డిస్మిస్ చేస్తూ వారిని వీధిలోకి తీసుకోవాలని గత 15 రోజులు ముందు ఆర్డర్స్ ఇచ్చినప్పటికీ అధికారులు ఇప్పటివరకు స్పందించకపోవడం దుర్మార్గం అన్నారు. ఉద్దేశ పూర్వకంగానే కోర్టు ఏం చేస్తుంది? అనే ధీమాతో స్పందిం చకుండా హైకోర్టు ఆదేశాలను కూడా లెక్క చేయ కుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై కలెక్టర్ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నది అనుమానాలకు దారితీస్తోందన్నారు. కోర్టు స్పష్టంగా ఏదైనా అనుమానాలు ఉంటే కోర్టులో పిటిషన్ వేసుకోవాలని అవకాశం ఇచ్చినప్పటికీ అధికారులు మీనవేషాలు వేయడం కోర్టు ధిక్కరణ కిందికి వస్తుందని తెలిపారు. కోర్టు ఆదేశాలను అమలు చేయని అధికారులపై కోర్టు ధిక్కరణ కేసు వేస్తామని దానికి అధికారులే బాధ్యత వహించాలని హెచ్చరించారు. అవినీతికి పాల్పడుతున్న కుప్పం ఐసిడిఎస్ అధికారులపై చర్యలు తీసుకోకుండా వర్కర్లపై కక్ష సాధింపు చర్యలు చేపట్టడం ఏమిటి? అని ప్రశ్నించారు. జిల్లాలో ఉన్న అంగన్వాడి సమస్యలు పరిష్కారం చేయాల్సిన జిల్లా ఛైర్మన్ గా ఉంటున్న కలెక్టర్ ఇతర పనులపై చూపుతున్న శ్రద్ధ అంగన్వాడీల సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారు. మహిళలపై చిన్న చూపు చూస్తూ గత నాలుగు నెలల నుండి జిల్లా సమన్వయ కమిటీ సమావేశం ఏర్పాటు చేయాలని పదేపదే అడుగుతున్నా ఉద్దేశపూర్వకంగానే దాటువేయడం సరి కాదన్నారు. అధికార పార్టీ చెపితే వేగంగా కదిలే అధికారులు , ప్రజల, ఇతరులు చెప్పే సమస్యలు పరిష్కారం చేయడంలో పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారు. ఇప్పటికైనా చిత్తశుద్ధితో అధికారులు జిల్లాలో ఉన్న ప్రజా సమస్యల పైన కార్మికుల సమస్యల పైన దృష్టి పెట్టాలని ఆయన కోరారు. లేనిపక్షంలో ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు.

తహశీల్దార్ల బదిలీలలో మతలబు ఏంటి?

ప్రజాశక్తి -పుంగనూరు: పుంగనూరు తహశీల్దారుల వరుస బదిలీలలో మతలబు ఏంటని పట్టణంలో తీవ్ర చర్చ నడుస్తోంది. రాజంపేట నుంచి పుంగనూరుకు బదిలీపై ఇచ్చిన తహశీల్దార్ సుబ్రహ్మణ్యం రెడ్డిని ఒక నెల కూడా పూర్తికాకుండానే బదిలీ చేశారు.2019 ఎన్నికలలో పుంగనూరు తహశీల్దారుగా పనిచేశారని తిరిగి2024 ఎన్నికలకు ఇక్కడికి రావడం పై నియోజక వర్గ టిడిపి ఇన్‌ఛార్జి చల్లా రామచంద్రారెడ్డి, బీసీవైపి వ్యవస్థాపక అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవులు ఎన్నికల కమిషన్‌కు తహశీల్దారు సుబ్రహ్మణ్యం రెడ్డి పై ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన కలెక్టర్ షన్మోహన్ పూతలపట్టుకు బదిలీ చేశారు. అక్కడ పనిచేస్తున్న శివరాముడును పుంగనూరుకు బదిలీ చేశారు. ఇద్దరు తహశీల్దారులు ఒకేరోజు బాధ్యతలు స్వీకరించారు. అయితే బాధ్యతలు తీసుకున్న 24 గంటలు గడవక ముందే తహశీల్దార్ శివరాముడను చౌడేపల్లికి బదిలీ చేయగా వెదురు కుప్పం తహశీల్దార్ శివయ్యను పుంగనూరు బదిలీ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. ఎన్నికల సమీపిస్తుండగా పుంగనూరు మండలానికి మాత్రం ముగ్గురు తహశీల్దారులను బదిలీలు చేయడంపై మతలబు ఏమిటని పలువురు చర్చించుకోవడం విశేషం.

శివుని బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

నేడు ముక్కంటి ధ్వజారోహణం
సోమవారం దేవరాత్రి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

దక్షిణ కైలాసమైన శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తాగ్రేసరుడైన భక్తకన్నప్పకు తొలిపూజతో భవుని బ్రహ్మోత్సవాలకు ఆదివారం అంకురార్పణ జరిగింది. పరమశివునికి అత్యంత ప్రీతి పాత్రుడైన భక్తకన్నప్ప ధ్వజారోహణంతో ఈ ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా ముక్కంటి ఆలయంలో భక్త కన్నప్ప ఉత్సవమూర్తికి విశేష అలంకరణ చేశారు. స్వామి వారిని సర్వాలంకారణ భూషితుణి చేశారు. ఈ అలంకరణలో భక్తకన్నప్ప దేదీప్యమానమై వెలిగి పోయారు. అలంకరణ పూర్తి చేసిన తరువాత ఆలయ పండితులు మంత్రోచ్ఛరణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం 3గంటల తరువాత భక్తకన్నప్ప ఉత్సవమూర్తిని మంగళ వాయిద్యాలు, మేళ తాళాల మధ్య భక్త కన్నప్ప కొండపైకి తీసుకెళ్లారు. అక్కడ ఉన్న ఆలయంలో ఉత్సవమూర్తిని ఉంచారు. ఆలయంలో స్వామి వారికి పూజలు చేశారు. ఆ తరువాత భక్తకన్నప్ప ఆలయానికి ఎదురుగా ఉన్న ధ్వజస్తంభానికి కొడిని ఎగురవేసి శాస్త్రోక్తంగా ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకలు తిలకించడానికి వందలాది మంది భక్తులు భక్తకన్నప్ప కొండపైకి తరలి వచ్చారు. ధ్వజారోహణం వీక్షించి మంత్రముగ్ధులయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్వీ నాగేశ్వరరావు, ఆర్‌డిఓ రవిశంకర్ రెడ్డి, పలువురు ప్రముఖులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

నేడు ముక్కంటి ధ్వజారోహణం

మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం మధ్యాహ్నం 12.30గంటల నుంచి శ్రీకాళహస్తీశ్వరస్వామి ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించనున్నారు. ముక్కంటి ఆలయంలో స్వామి వారి ఆలయానికి ఎదురుగా ఉన్న ధ్వజస్తంభం వద్ద ఈ ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహిస్తారు. ఇందులో భాగంగా ఉదయం వెండి అంబారీ వాహనసేవ చేయనున్నారు. పంచమూర్తులు చతుర్మాడ వీధుల్లో విహరిస్తారు. ఇక రాత్రి 8గంటలకు శ్రీకాళహస్తీశ్వరస్వామి వెండి అంబారీ పైన జ్ఞానప్రసూనాంబ అమ్మవారు చప్పరంపై పురవిహారం చేయనున్నారు.

నేడు దేవరాత్రి

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో మొదటి రాత్రిని దేవరాత్రి అంటారు. త్రిపురాసురుని సంహరించడానికి సముద్రంలో అమృత మథనం కోసం దేవతలందరూ సమావేశమై తమను త్రిపురాసురుని బాధ నుంచి కాపాడేది ఒక్క కైలాసనాథుడే అని చర్చించుకోవడాన్ని దేవరాత్రి అంటారు. దేవరాత్రి రోజు స్వామి వారు వెండిపల్లకిలో దర్శనమిస్తారు.



రెండు పోలియో చుక్కలతో బంగారు జీవితం: మేయర్

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్ : పిల్లలకు రెండు పోలియో చుక్కలు వేయిస్తే పోలియో బారిన పడకుండా బంగారు జీవితం వుంటుందని చిత్తూరు నగర పాలక సంస్థ మేయర్ ఆముదా పేర్కొన్నారు. ఆదివారం ఉదయం టెలిఫోన్ కాలనీ అర్బన్ హెల్త్ క్లినిక్‌లో డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, 31వ డివిజన్ కార్పొరేటర్ సయ్యద్, జిల్లా పల్స్ పోలియో నోడల్ ఆఫీసర్ డాక్టర్ దేవదాసు, డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ ఓ ప్రభావతి దేవిలతో కలసి ఐదేళ్లలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేసి పల్స్ పోలియోను ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఐదేళ్లలోపు రెండు పోలియో చుక్కలు వేయడం వల్ల పిల్లలకు బంగారు జీవితం అందించిన వారమవు తామని తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విద్యకు, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, ఇటీవల జగనన్న సురక్షా క్యాంపులు నిర్వహించి ప్రతి వార్డు సచివాలయ పరిధిలో హెల్త్ క్యాంపు నిర్వహించి అందరికీ అన్ని రకాల వైద్య పరీక్షలు చేయించడంతో పాటు అవసరమైన వారికి మందులు ఇచ్చారన్నారు. పాఠశాలల్లో జగనన్న కంటి వెలుగు ద్వారా పిల్లలందరికీ కంటి పరీక్షలు చేయించి అవసరమైన వారికి కంటి అద్దాలు ఇచ్చారని తెలిపారు. డియం అండ్‌హెచ్‌ఓ మాట్లాడుతూ జిల్లాలో 5 సంవత్సరాల లోపు 2,09,971 మంది పిల్లలు ఉన్నా రని, అందరికి వంద శాతం వేస్తామని తెలిపారు. జిల్లాకు 2,79,400 పోలియో డోసులు వచ్చాయని, 32 మండలాల్లోని 612 గ్రామ పంచాయతీలు, 503 గ్రామ సచివాలయాల్లో, 109 వార్డు సచివాలయాల పరిధిలో 1,415 పోలియో కేంద్రాలు ఏర్పాటు చశామని తెలిపారు. 5,660 మంది వైద్య సిబ్బందిని ఏర్పాటు చేశామని, ప్రతి పోలియో కేంద్రంలో



పల్స్ పోలియోను ప్రారంభిస్తున్న చిత్తూరు నగర మేయర్ అముద

నలుగురు సిబ్బంది ఉంటారని, వీరు సుమారు 250 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేస్తారని పేర్కొన్నారు. జన సంచారం ఎక్కువగా ఉండే ప్రాంతంలో, ఆర్టీసీ బస్టాండ్ లోను, రైల్వే స్టేషన్స్ లోను, మురికివాడలోను ఇటుక బట్టీల వద్ద పనిచేసే చోట్ల పోలియో కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. అనివార్య కారణాల వల్ల ఆదివారం పోలియో చుక్కలు వేసుకోని పిల్లలకు సోమవారం, మంగళవారం, రెండు రోజులు 4,83,028 గృహాలకు సంబంధించి ఇంటింటికి వైద్య సిబ్బంది వెళ్లి పిల్లలకు పోలియో చుక్కలు వేసేందుకు 142 రూట్లు ,64 మొబైల్ వాహనాలు ఏర్పాటు చేశామన్నారు. రెండు పోలియో చుక్కలు వేయడం వల్ల జీవితంలో పిల్లలు పోలియో బారిన పడ కుండా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో 31వ డివిజన్ కార్పొరేటర్ సైయాద్, డిఐఓ డాక్టర్ రవిరాజు, డిప్యూటీ డి యం అండ్‌హెచ్ ఓ వెంకటప్రసాద్, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ లోకేష్, డాక్టర్ శిరీష, వైద్య, వార్డు సచివాలయ సిబ్బంది వాలంటర్లు పాల్గొన్నారు.

సుండుపల్లి కిరణ్మయికి ఎస్వీయూ డాక్టరేట్

ప్రజాశక్తి - క్యాంపస్: ఎస్వియూ రసాయనశాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని సుండుపల్లి కిరణ్మయికి డాక్టరేట్ ప్రదానం చేసినట్లు వర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి దామ్లా నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. రసాయనశాస్త్ర విభాగం ఆచార్యులు, ఎస్వియూ పూర్వపు ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యురాలు ఆచార్య జి.మాధవి మార్గదర్శకత్వంలో 'ఫ్యాబ్రికేషన్ ఆఫ్ ఎలక్ట్రోకెమికల్ సెన్సార్ ఫర్ బయో మెడికల్ అప్లికేషన్స్' అను అంశంపై పరిశోధన



గ్రంథాన్ని వర్సిటీకి సమర్పించినట్లు వివరించారు. కిరణ్మయి పలు జాతీయ, అంతర్జాతీయ పరిశోధనా జర్నల్స్‌లో అనేక పరిశోధనాపత్రాలను ప్రచురించారు. అనేక జాతీయ, అంతర్జాతీయ పరిశోధనా సదస్సులలో పాల్గొని అనేక పరిశోధనా పత్రాలను సమర్పించినట్లు వివరించారు. సుండుపల్లి కిరణ్మయికి డాక్టరేట్ డిగ్రీ అవార్డు రావడం పట్ల పలువురు ఆచార్యులు, పరిశోధకులు, బంధుమిత్రులు శుభాకాంక్షలు తెలిపారు.



గల్లంతైన విద్యార్థులు మృతి

ప్రజాశక్తి -బంగారుపాళ్యం:

గల్లంతైన విద్యార్థులు విగత జీవులుగా ఒడ్డున చేరారని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం తమిళనాడు మహాబలిపురం వద్ద సముద్రంలో ఈత సరదాకు వెళ్లిన విజయ్, మోనిష్ లు మృతి దేహాలు వెలికి వచ్చినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. విజయ్ మృత దేహానికి బంగారుపాళెం మండలం నలగాంపల్లి పంచాయతీ కెసికటి గ్రామంలో ఆదివారం దహన సంస్కారాలు చేశారు. మోనిష్ మృతదేహానికి సోమవారం పోస్టుమార్టం అనంతరం గ్రామానికి తీసుకురానున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.



టెన్త్ పరీక్షలపైనే ఫోకస్

- ఉత్తమ ఫలితాలు సాధిస్తాం
- సి. దేవరాజు, జిల్లా విద్యాశాఖాధికారి

ఇంటర్వ్యూ

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: జిల్లా విద్యాశాఖ మరో 12 రోజుల్లో ప్రారంభం కానున్న టెన్త్ పరీక్షల పైనే ఫోకస్ చేస్తోంది. ఈ ఏడాది జిల్లాలో ఉత్తమ ఫతాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు. గతేడాది కంటే మంచి ఫలితాలు సాధించాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని, ప్రభుత్వం విద్యాశాఖలో తీసుకొచ్చిన మార్పులో విద్యార్థులో చదువుపట్ల ఆసక్తి పెరిగిందని, ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్నామని జిల్లా విద్యాశాఖాధికారి సి. దేవరాజు అన్నారు. ఈ ఏడాది టెన్త్ పరీక్షలకు సిద్ధం అవుతున్న విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించామని వారు తెలిపారు. ప్రజాశక్తి అడిగిన పలు ప్రశ్నలకు డిఇవో సమాధానం ఇచ్చారు.. వారి మాటల్లోనే..

ప్రశ్న: ఈ ఏడాది పది పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తారా..?

సమాధానం: ప్రణాళిక బద్ధంగా పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు విద్యాబోధన చేశారు. జనవరి నాటికీ సిలబస్ పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశాం. జనవరి నుండి పరీక్షలు ప్రారంభం నాటికి సిలబస్ రివిజన్ చేయాల్సి ఉంటుంది.

ప్రశ్న: ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలెన్ని ....?

సమాధానం: ఉమ్మడి జిల్లాలో 4,803 ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినివిద్యార్థులకు ప్రభుత్వం అమలు చేస్తున్న జగన్న అమ్మఒడి, గోరుముద్ద, జనన్న విద్యాదీవెన, తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ జరుగుతోంది.

ప్రశ్న: గతఏడాది పదో తరగతి ఉత్తీర్ణత ఎంత ?

సమాధానం: గత ఏడాది అంటే 2022-23లో చిత్తూరు జిల్లాలో 69.53 శాతం, తిరుపతి జిల్లాలో 75.70 శాతం, అన్నమయ్య జిల్లాలో 69 శాతం పదో తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. బాలురు 64.78 శాతం, బాలికలు 74.65 శాతం ఉత్తీర్ణులయ్యారు.

ప్రశ్న: డిజిటల్ విద్య ఎలా సాగుతోంది?

సమాధానం: ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం డిజిటల్ విద్యకు శ్రీకారం చుట్టింది. ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులకు బైజూస్ కంటెంట్‌తో కూడిన ఉచిత ట్యాబ్‌లను పంపిణీ చేశారు. జిల్లాలో 38,338 మంది 8వ తరగతి విద్యార్థులకు, 6,592 మంది ఉపాధ్యాయులకు ఉచిత ట్యాబ్‌లు పంపిణీ చేశాం.

ప్రశ్న: ఉన్నత పాఠశాలలు జూనియర్ కళాశాల లుగా ఎన్ని మారాయి?

సమాధానం: ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరంలో 20 ఉన్నత పాఠశాలలను జూనియర్ కళాశాలలుగా మార్చింది. ఈ కళాశాలల్లో ఎంపిసి, బైపిసి, సిఈసి కోర్సును బోధిస్తున్నారు.



జిల్లా విద్యాశాఖాధికారి సి దేవరాజు

నేడు చెరువు చేపల వేలం పాట

ప్రజాశక్తి -సోమల: సోమల మండలం పొదలకుంట పల్లె పంచాయతీలోని దలవాయి చెరువు చేపల వేలం పాటలను సోమవారం గ్రామ సచివాలయంలో ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి జయశంకర్ తెలిపారు. వేలం పాటలు పాడదలిచిన వారు 50 వేల రూపాయల డిపాజిట్ చెల్లించి వేలం పాటలో పాల్గొన వచ్చని తెలిపారు.

'వైసిపీకే బలిజల మద్దతు'

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: వైసిపి అభ్యర్థిగా చిత్తూరు నుండి పోటీ చేస్తున్న ఎంసీ విజయనందరెడ్డి కే బలిజల మద్దతు ఉంటుందని బలిజ సంఘం నేతలు స్పష్టం చేశారు. ఆదివారం స్థానిక కొంగారెడ్డిపల్లి నుండి గంగినేని చెరువు వరకు ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బలిజ సంఘం నేతలు నందగోపాల్, మధుసూదన్ రాయల్, రవి నాయుడు, అపోజి, శివ కుమార్ లు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైసిపి అభ్యర్థి విజయానంద రెడ్డి గెలుపు కోసం బలిజ కులస్తులందరూ సమిష్టిగా పనిచేయనున్నట్లు తెలిపారు. జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాల అమలు, చిత్తూరు అభివృద్ధి కోసం విద్యానంద రెడ్డిని గెలిపించాలని పిలుపు నిచ్చారు. గంగినేని చెరువు వద్ద బలిజల ఆరాధ్య దైవం శ్రీకృష్ణదేవరాయలు విగ్రహ ఏర్పాటుకు విజయానంద రెడ్డి కృషి అభినందనీయమని తెలిపారు.

నేటి నుంచి ఇంటింటికీ టిడిపి

ప్రజాశక్తి -శాంతిపురం : బాబు సూపర్ 6 కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉదయం 9గంటలకు శాంతిపురం మండలం లోని 23 గ్రామ పంచాయతీల్లో ఇంటింటికి బాబు ష్యూరిటీ, భవిష్యత్తు గ్యారెంటీ ప్రారంభం అవుతుందని మాజీ ఎమ్మెల్సీ గౌన్ వారి శ్రీనివాసులు తెలిపారు. ఇందులో భాగంగా ఆయా పంచాయతీల్లో పర్యవేక్షకులుగా ముఖ్య నాయకులు మండల పార్టీ అధ్యక్షులు విశ్వనాథనాయుడు భాష్యం పాల్గొంటారని పేర్కొన్నారు.

గురజాలకు బెంగళూరు బిల్డర్స్ మద్దతు

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్ : చిత్తూరు నుండి బెంగళూరుకు వెళ్లి పారిశ్రామికవేత్తగా ఎదిగి చిత్తూరు టిడిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న గురజాల జగన్మోహన్ కు జిల్లా నుండి బెంగళూరుకు వెళ్లి స్థిరపడిన బిల్డర్స్ మద్దతు తెలిపారు. ఆదివారం చిత్తూరు బెంగళూరు ఆర్ఎల్ కళ్యాణ మండపం వరకు కార్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆరేళ్ల కళ్యాణ మండపంలో నిర్వహించిన సమావేశంలో టిడిపి అభ్యర్థి గురజాల జగన్మోహన్ ను గెలిపిస్తేనే చిత్తూరు పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందని బెంగళూరు బిల్డర్స్ అసోసియేషన్ నాయకులు కోరారు. ఇందుకు చిత్తూరు జిల్లా నుండి బెంగళూరుకు వెళ్లి స్థిరపడిన ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. టిడిపి అభ్యర్థికి మద్దతు పలికిన సీకే బాబును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సినీ నటుడు సప్తగిరి ప్రసాద్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దొరబాబు, కోదండ యాదవ్, చంద్ర ప్రకాష్, తెలుగు యువత నాయకులు వరుణ్ లతోపాటు బెంగళూరు బిల్డర్స్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

13 మంది రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్

ప్రజాశక్తి -సోమల: సోమల పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ వెంకట నరసింహులు మండలంలోని 13 మంది రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇచ్చి సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల నేపథ్యంలో మండలంలోని పలువురు రౌడీషీటర్లను గుర్తించి వారికి ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అల్లర్లకు పాల్పడవద్దని మంచి నడవడికతో మెలగాలని , ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రవర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

టిడిపి మహిళా గృహ సారధులకు శిక్షణ

ప్రజాశక్తి - రామకుప్పం: టిడిపి 23 బూత్‌లకు మహిళా గృహ సారధులకు శిక్షణను మండలంలోని విజలాపురం మురుగేష్ కళ్యాణంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు, చంద్రబాబు పిఎ మనోహర్, డాక్టర్ సురేష్ మాట్లాడుతూ మహిళ గృహసారథులు గ్రామాల్లో పర్యటించి ప్రతి ఓటరును టిడిపి ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ఇంటింటా ప్రచారం నిర్వహించాలన్నారు. వైసిపి చేపడుతున్న అరాచకాలు, అక్రమ కేసులు పెడుతూ పేద ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న విషయాన్ని ప్రజలకు వివరించి చైతన్యం తీసుకురావాలన్నారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబుకు అఖండ మెజార్టీని తీసుకొచ్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆనంద రెడ్డి, మునస్వామి, నరసింహులు, ఆంజనేయ రెడ్డి, రామ్మూర్తి, శ్రీనివాసులు రెడ్డి, నందా రెడ్డి, మనోహర్, విజయ్ కుమార్ రెడ్డి, సుబ్రీ ,వెంకటాచలం, శంకరాచలం, అనసూయమ్మ, పద్మమ్మ, అలివేలు మంగమ్మ, చంద్రకళ పాల్గొన్నారు.

భద్రత పాటించి ప్రమాదాలు నివారించాలి: సిఐ

ప్రజాశక్తి -బంగారుపాలెం: రోడ్డు భద్రతలు పాటించి ప్రమాదాలు నివారించాలని సిఐ నాగరాజు రావ్ అన్నారు. ఆదివారం మండలంలోని పోలీస్ స్టేషన్ నుండి కళాశాల వరకు ద్విచక్ర వాహన మరమ్మతులు చేపట్టే (స్కూటర్ మెకానికల్) వారు ర్యాలీ బంగారుపాళ్యం మండల అధ్యక్షులు పురుషోత్తం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు రోడ్డు భద్రతలు పాటించాలని ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ వాహనం కండిషన్లో చూసుకోవాలని ద్విచక్ర వాహన ప్రమాదంలో ఎక్కువ భాగం హెల్మెట్ లేకపోవడం వల్లే వాహనదారులు మృత్యువాత పడుతున్నారని గ్రహించాలన్నారు. అనంతరం ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు సంతోష్ ఉపాధ్యక్షులు ఇస్మాయిల్ ఉపాధ్యక్షులు చిన్న జాకీర్ సభ్యులు సతీష్, చంద్రబాబు, సౌకత్, చిట్టి, నజీర్, షమీవుల్లా, ఉమేష్, రసూల్, రబ్బాని పాల్గొన్నారు.



నూతన భవనం ప్రారంభిస్తున్న దృశ్యం

జోయాలుక్కాస్ సాయం

రూ.22 లక్షల వ్యయంతో వసతి గృహం ప్రారంభం

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి ప్రభుత్వ పాఠశాలలో జోయాలుక్కాస్ ఫౌండేషన్ అధినేత సహకారంతో బైరెడ్డిపల్లి మండలంలోని ఆంధ్ర ప్రదేశ్ గురుకుల విద్యాలయం కమ్మనపల్లిలో శిథిల పరిస్థితుల్లో ఉన్న వసతి గృహాలను ఆ సంస్థ వారు తిలకరించి 22 లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. పాఠశాల విద్యార్థులకు అసౌకర్యంగా ఉన్న గృహాన్ని పరిశీలించిన ఆ సంస్థ వారు ప్రిన్సిపల్ ఈఅర్‌శోభ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఇంజనీరింగ్ నిపుణులతో ఎస్టిమేషన్ వేయించి న విషయం విదితమే. ఈ విషయం తెలుసుకున్న జోయాలుక్కాస్ ఫౌండేషన్ అధినేత దుబాయ్ లో ఉంటూ దీన్ని పరిశీలించిన వెంటనే పాఠశాలకు 22 లక్షలు మంజూరు చేశారు. వారి సహకారంతో ఆంధ్రప్రదేశ్ జోయాలుక్కాస్ ఫౌండేషన్ మేనేజర్ రిజేస్ చిత్తూరు జిల్లా మేనేజర్ దేవదాస్ ఆధ్వర్యంలో వసతి గృహాలను విద్యార్థులకు అనుకూలంగా నిర్మించి ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జోయలుకా స్ సంస్థ వారు మాట్లాడుతూ తమ సంస్థ అధినేత విద్యాదానానికి విద్యార్థులు బాగుల కోసం వెంటనే ప్రభుత్వం వేసిన ఎస్టిమేషన్ ప్రకారం 22 లక్షల రూపాయలు వ్యయంతో గృహం నిర్మించారని తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ శోభ మాట్లాడుతూ ఆ సంస్థ అధినేత చేసిన సహాయం విద్యార్థులు మరవలేమని కృతజ్ఞతలు తెలిపారు. దానంలోకి కెల్లా విద్యా దానం గొప్పదని, ఆ సంస్థ వారు ఆదేశానుసారం గ్రామాల్లో తల్లి తండ్రి లేని పిల్లలకు విద్యను అందించేందుకు ఎల్లవేళలా తాము సహకరిస్తామని అధినేత తెలపడం చాలా సంతోషకరమని అలాంటి పేద పిల్లలు గుర్తించి సంస్థకు తెలిపితే వారికి కూడా మంచి చేస్తామని పేర్కొన్నారు. పేద కుటుంబాలకు స్థలం ఉండి నివాస గృహంలేని పక్షంలో సంస్థ వారు ఉచితంగా గృహం కూడా నిర్మించి ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు జోయలుక్కాస్ ఆంధ్రప్రదేశ్ మేనేజర్ రిజిష్, చిత్తూరు జిల్లా మేనేజర్ దేవదర్శన్, ఎంఈఓ సాయి లీల, పాఠశాల ఛైర్మన్ సురేంద్ర నాథ్ రెడ్డి, వైస్ ఛైర్మన్ రూప, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పుంగనూరులో అరాచక పాలన

- రైతులకు అన్ని రకాల ఇబ్బందులు
- పెద్దిరెడ్డిది అభివృద్ధి కాదు.. దోపిడీ
- బీసీవైపి వ్యవస్థాపక అధ్యక్షుడు రామచంద్ర యాదవ్


మాట్లాడుతున్న బీసీవైసీ వ్యవస్థాపక అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్

ప్రజాశక్తి- పుంగనూరు: రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పుంగనూరు నియోజకవర్గంలో అరాచక పాలన జరుగుతోందని భారత చైతన్య యువజన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ అన్నారు. మండలంలోని చదల్లా కాటిపేరు రోడ్డు మార్గంలో ఉన్న మామిడి తోటలో ధర్మ పోరాట సభను ఆదివారం నిర్వహించారు. సభకు నియోజకవర్గ నలుమూలల నుండి అధిక సంఖ్యలో బిసివైపి కార్యకర్తలు వచ్చారు. ఈ సందర్భంగా బోడె రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ పుంగనూరు నియోజకవర్గంలో రైతుల శ్రమ దోపిడీపై యువత నిరుద్యోగంపై బలహీన వర్గాల సమస్యలపై సమర శంఖం పూరించే వేదికగా ధర్మ పోరాట సభ నిర్వహిస్తున్నామన్నారు. రాజకీయ మార్పుల కోసం అడుగులు వేసే సభ ధర్మ పోరాట సభ అన్నారు. నియోజకవర్గంలో వైసిపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇక్కడ ఎమ్మెల్యే, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అరాచక పాలన సాగిస్తున్నారని దుయ్యపట్టారు. రైతులను అన్ని రకాల ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు. రైతుల పాల దోపిడీ ఓ వైపు, భూకబ్జాలు మరో వైపు, ఎదిరించి పోరాడితే కేసులు ఓవైపు బలహీన వర్గాలపై దౌర్జన్యాలు ఇలాంటి సంఘటనలే గడచిన ఐదేళ్లగా ఆయన చేపట్టిన నిర్వాకం అన్నారు. నిరుద్యోగ యువతకు ఫ్యాక్టరీలు ఏర్పాటు అంటూ భూ దోపిడీని కొనసాగిస్తున్నారని దుయ్యబట్టారు. ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకొని ప్రాజెక్టుల పేరుతో రూ.2,150 కోట్లు దోచుకున్నారని ఇది ప్రజలు గమనించాలన్నారు. పుంగనూరు దాహార్తిని తీరుస్తానని రూ.100 కోట్లు ఖర్చుపెట్టి నిర్వీర్యం చేసిన ఘనత పెద్దిరెడ్డికే దక్కుతుందన్నారు. ఎవరైనా ఎదిరిస్తే ఆయన మాట వినలేదంటే కేసులు, జైలే తప్ప ఇలాంటి అరాచక పాలన సాగిస్తూ అనేక ఇబ్బందులు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. రెండున్నర సంవత్సరం నిరీక్షణ తర్వాత పోరాట సభను సుప్రీంకోర్టు తలుపులు తడితే పుంగనూరులో ధర్మ పోరాట సభ నిర్వహించుకోవలసిన దౌర్భాగ్య స్థితి వచ్చిందన్నారు. సుమారు 40 సంవత్సరాల పాటు శాంతియుత రాజకీయా లకు జరిగాయని, అందుకు నిదర్శనం సమితి ప్రసిడెంటుగా ఉన్న ఓబుల్ రెడ్డి, 3 పర్యాయాలు ఎంపీ, 3 పర్యాయాలు ఎమ్మెల్యేగా పనిచేసిన నూతన కాలువ రామకృష్ణారెడ్డి కుటుంబాల వారు శాంతియుత రాజకీయాలు చేసే అభివృద్ధిని చేసిన ఘనత కూడా వారికి దక్కుతుందన్నారు. గడిచిన 15 సంవత్సరాలుగా ఇప్పుడు దౌర్జన్యాలు, రౌడీయిజాలు చేస్తున్న ప్రజా పాలకుడికి బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందన్నారు. 2019 అధికారం లోకి వచ్చినప్పటి నుంచి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి 35 వేల కోట్లు అక్ర మంగా సంపాదించారన్నారు. పుంగనూరు నియోజకవర్గ ప్రజలు భారత చైతన్య యువజన పార్టీ అయిన రైతు చెరకు కాడ గుర్తుకు ఓటు వేసి ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి ఎలా ఉంటుందో చేసి చూపిస్తానన్నారు. ఇక్కడ రోడ్ల అభివృద్ధి జరగలేదని ఆయన స్వలాభం కోసం చేసిన అభివృద్ధి తప్పితే ప్రజల కోసం చేసిందేమీ లేదన్నారు. నియోజకవర్గంలో నిరుద్యోగ సమస్య పరిష్కరించక పోయినా యువతను గంజాయికి, మద్యానికి వైసిపి ప్రభుత్వం అలవాటు చేయించిందని, యువతను పెడదారి పట్టించిన ఘనత కూడా వారికే దక్కుతుందన్నారు. పుంగనూరు నియోజకవర్గంలో నాయ కత్వం మార్పు అవసరమని, 15 సంవత్సరాలుగా పట్టి పీడి స్తున్నపెద్దిరెడ్డి కుటుంబాన్ని ఇంటికి సాగనంపే సమయం ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ వైపు నాయకులు మాజీ ఏఎంసీ ఛైర్మన్ హరినాథ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ చన కంటి సంభ మూర్తి,పాలరమేష్, హరిబాబుయాదవ్, సుధాకర్ యాదవ్ ప్రసంగించారు. ప్రముఖ గాయని మధుప్రియ పాటలతో యువతను ఉర్రూతలూగించింది. ఈ కార్యక్రమంలో బిసివైపి కార్యకర్తలు పాల్గొన్నారు.



జిజేఎంను గెలిపించండి: మాజీ ఎమ్మెల్యే


ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: చిత్తూరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి గురజాల జగన్మోహన్ ను గెలిపిం చాలని మాజీ ఎమ్మెల్యే సీకే బాబు పిలుపు నిచ్చారు. స్థానిక కట్టమంచి లోని సీకే బాబు నివాసంలో అనుచరులు, అభిమా నుల ఆత్మీయ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సీకే బాబు మాట్లాడుతూ సేవా భావం, పార్టీ పట్ల అంకిత భావంతో పనిచేస్తున్న చిత్తూరు టిడిపి అభ్యర్థి గురజాల జగన్మోహన్ ను గెలిపించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. గురజాల అభ్యర్థిత్వాన్ని బలపరుస్తున్నట్లు తెలిపారు. ఆయన గెలుపు కోసం కృషి చేయనున్నట్లు చెప్పారు. రానున్న ఎన్నికల్లో అత్యంత మెజారిటీతో టిడిపి అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ సమా వేశంలో గురజాల జగన్మోహ న్ సికే బాబును కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమా వేశంలో మాజీ ఎమ్మెల్యే సీకే బాబు అను చరులు, అభిమా నులు పాల్గొన్నారు.


మాజీ ఎమ్మెల్యే సికె బాబుకు అభినందనలు తెలుపుతున్న గురజాల జగన్మోహన్

ఎమ్మెల్యేగా గెలిపిస్తే అభివృద్ధి చేస్తా

- టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ థామస్

ప్రజాశక్తి -గంగాధర నెల్లూరు: 'నన్ను గంగాధరనెల్లూరు ఎమ్మెల్యేగా గెలిపిస్తే అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తాను..' అని నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి డాక్టర్ థామస్ అన్నారు. గంగాధరనెల్లూరు మండలం వీరక నెల్లూరులో ఇన్‌ఛార్జి థామస్ సొంత నిధులు రూ.5 లక్షలతో మినరల్ వాటర్ ప్లాంట్‌ను కొత్తగా ఏర్పాటు చేశారు. ఆ ప్లాంటును ఆదివారం టిడిపి నేతలతో కలిసి థామస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'మీ ఇంటికి మీ థామస్' కార్యక్రమానికి వచ్చినప్పుడు ఆ గ్రామం వాళ్లు తాగునీరు బురదగా వస్తోందని తమకు మినరల్ వాటర్ ప్లాంట్ కావాలని అడిగారన్నారు. తన సొంత నిధులతో త్వరలో ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చానని తాను ఎమ్మెల్యే గా గెలవకముందే కొన్ని రోజుల వ్యవధిలోనే ఇచ్చిన హామీ ని నెరవేర్చానని తెలిపారు. ఎస్సీ కులాన్ని అడ్డం పెట్టుకొని పదవులు అనుభ విస్తున్న డిప్యూటీ సీఎం నారాయ ణ స్వామి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేసింది శూన్యమన్నారు. వీరక నెల్లూరు ఎంపీటీసీకి మరిది, వైసీపీకి చెందిన ఏకాంబరం థామస్ సమక్షంలో టిడిపి కండువా కప్పుకుని పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు స్వామిదాస్ , జనసేన మండల అధ్యక్షుడు సురేష్ రెడ్డి , వీరక నెల్లూరు మాజీ సర్పంచ్ విజయన్, జిల్లా తెలుగు యువత మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి దేవపత్ని ధనుంజయ నాయుడు, నేతలు కామసాని కోదండ రెడ్డి, ముని రాజుల యాదవ్, జ్యోతి యాదవ్ చిరంజీవి నాయుడు , గుండయ్య, రుద్రయ్య నాయుడు ,లోకనాథ రెడ్డి , నెల్లేపల్లె సుబ్రమణ్యం, చంద్రబాబు గౌడ్ పాల్గొన్నారు.



వాటర్ ప్లాంటును ప్రారంభిస్తున్న థామస్

వెదురుకుప్పం: వెదురుకుప్పం మండలం తిప్పినాయుడు పల్లి హరిజన వాడలో భవిష్యత్తు గ్యారంటీ –బాబు ష్యూరిటీని టిడిపి మండల అధ్యక్షులు కామసాని లోకనాథరెడ్డి ఆధ్వర్యంలోనిర్వహించారు. ఈ కార్యక్రమంలో థామస్ వెంట మండల పార్టీ మాజీ అధ్యక్షులు మోహన్ మురళి, జిల్లా వాణిజ్య విభాగ కార్యదర్శి బోడ్డిరెడ్డి వెంకటరమణారడ్డి, ఎన్నారై మీడియా కో..ఆర్డినేటర్ గురుసాల కిసాన్ చంద్, నాయకులు మోహన్ యాదవ్, గుండయ్య, చెంగల్ రాయల్ రెడ్డి, భాస్కర్ నాయుడు, ఈశ్వరయ్య, పాల్గొన్నారు.

జగనన్న పాలనలో అన్ని వర్గాలకు సముచిత స్థానం

ఎమ్మెల్యే వెంకటే గౌడ

ప్రజాశక్తి -వి కోట : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సమచిత స్థానం కల్పించాలని పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ తెలిపారు. మండల పరిధిలోని బోయచిన్నాగనపల్లి పంచాయతీ కేంద్రంలో ఆదివారం ఎమ్మెల్యే సమక్షంలో టిడిపి నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు వైసిపిలో చేరారు. వారందరికీ పార్టీ కండువా కప్పి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్న ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు రాష్ట్రంలోని ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ప్రతిపక్ష పార్టీలకు చెందిన నేతలు, కార్యకర్తలు వైసిపి పట్ల ఆకర్షితులై పార్టీకి మద్దతు పలుకుతున్నారన్నారు. తమ ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ వారి అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు అందిస్తు న్నామని తెలిపా రు. రాబోవు ఎన్నిక ల్లో ప్రజలు మళ్లీ జగనన్నకు మద్దతుగా నిలిచి ఎమ్మెల్యే గా తనకు మరో అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యువరాజ్, వైస్ ఎంపీపీ తమీం ఖాన్, లక్ష్మణ్ రెడ్డి, రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బాల గురునాథ్, వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిఎన్ నాగరాజు, ప్రతాప్ రెడ్డి, సుధాకర్ రెడ్డి తోపాటు పలువురు ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే సమక్షంలో పలువురు వైసిపిలో చేరుతున్న దృశ్యం

పూర్వ విద్యార్థుల కలయిక ఓ అద్భుతం

ప్రజాశక్తి- వెదురుకుప్పం: శ్రీరంగరాజుపురం మండలంలో 20 ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థులు అందరూ ఒక చోట కలవడం ఓ అద్భుతమని పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు అన్నారు. ఎస్ ఆర్ పురం మండలంలోని ఆరిమాకులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003 –2004లో పదవతరగతి చదువుకున్నవారు ఆరిమాకులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. ఈ సమ్మేళనానికి సుమారు 150 మంది విద్యార్థులకు 50 మంది పాల్గొన్నారు. వారిలో వ్యాపారం, బిల్డర్‌గా, ఉపాధ్యాయుడిగా వివిధ రంగాల్లో స్థిరపడి ఉన్నత స్థితికి ఎదిగిన వారు పది మందికి ఉపాధి చూపుతూ ఆదర్శంగా నిలిచారని ఒకరి కొకరు వారి ఆనందాన్ని పంచు కుంటూ ఆనందంగా గడిపారు. చదువు కునే సమయంలో వారి గడిపిన జ్ఞాపకాలతో ఒకరి కొకరు చెప్పు కుం టూ ఉత్సాహంగా వారి ఆనందాన్ని గురువు లతో పంచుకున్నారు. తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని పూర్వ విద్యార్థులు అన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రయ్య , మోహన్ నాయుడు, గోపీనాథ్, విశ్వనాథ్ ఆచారి, జగన్నాథ నాయుడు, శ్రీహరి, ధనలక్ష్మి ,ఊర్మిళ ఉపాధ్యాయుల బృందం, పూర్వ విద్యార్థులు


సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

పోలియో నిర్మూలన అందరి బాధ్యత


పల్స్‌పోలియోను ప్రారంభిస్తున్న జెడ్‌పి ఛైర్మన్ శ్రీనివాసులు

ప్రజాశక్తి -వికోట : పోలియో నిర్మూలన సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని దీనికి ప్రతి ఒక్కరూ సహకరిం చాలని జెడ్పీ ఛైర్మన్ శ్రీనివాసులు తెలిపారు. మండల కేంద్రం వికోట లో ఆదివారం పల్స్ పోలియోను జెడ్పీ ఛైర్మన్ శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేయడం ద్వారా పోలియో వ్యాధిని నివారించవచ్చని వారు సూచించారు. ప్రభుత్వాలు ముమ్మరంగా పోలియో నిర్మూలనకు చర్యలు చేపడుతున్నాయన్నారు. ప్రతి తల్లి తమ బిడ్డలకు చుట్టుపక్కల పిల్లలకు పోలియో చుక్కలు వేయించేలా అవగాహన కల్పించాలని కోరారు. పల్స్‌పోలియోను విజయవంతమయ్యేందుకు ఆరోగ్య సిబ్బందికి ప్రజా ప్రతినిధులు, అన్ని వర్గాల ప్రజలు సహకరించాలన్నారు.

సోమల: సోమల మండలంలోని మూడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని గ్రామాలలో పల్స్ పోలియోను విజయవంతంగా నిర్వహించారు. కందూరు, సోమల, పెద్ద ఉప్పరపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో పలు పోలియో చుక్కల కేంద్రాలను ఏర్పాటు చేసి చిన్నారులకు పోలియో డ్రాప్స్ అందించారు. కందూరులో మాజీ ఏఎంసీ ఛైర్మన్ అమాస మోహన్, సర్పంచి బాషా మసూద్, సోమలలో వైస్ ఎంపీపీ ప్రభాకర్, నాయకులు వెంకటరమణ వెంకటేశ్వరరావు పోలియో చుక్కలను చిన్నారులకు వేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు విజయలక్ష్మి బాలాజీ, సోనియా, జయసింహ, ప్రదీప్, కుమార్, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్వేటినగరం: మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయం వద్ద ఆదివారం పల్స్ పోలియోను మేజర్ పంచాయతీ కార్వేటినగరం సర్పంచ్ ధనంజయవర్మ ఆదివారం ప్రారంభించారు. మండంలోని 22 పంచాయతీలోను ఆయా సర్పంచులు, ఎంపీటీసీలు, చిన్నారులకు పోలియో చుక్కలు అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భువనేశ్వరీ, డాక్టర్ హేమశ్రీ, పర్యవేక్షకులు అంబరిషిరాజు, పీహెచ్ఎన్ గౌరి, సీహెచి కవిత, ఏఎన్ ఎం సుమతి, అంగన్‌వాడీ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

వెదురుకుప్పం: మండలంలో పల్స్ పోలియో ఆదివారం విజయవంతంగా పూర్తి చేసామని పచ్చికాపలం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ సురేఖ తెలిపారు. మొత్తం 4619 మంది పిల్లలు వుండగా 4527 మందికి పోలియో చుక్కలు వేసినట్లు ఆమె తెలిపారు. మండలాన్ని మూడు రూట్లుగా విభజించి 32 పల్స్ పోలియో బూత్‌లు ఏర్పాటు చేసి పోలియో చుక్కలు అందించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు, ఆశ వర్కర్లు, సమిష్టిగా పాల్గొన్నారు.

బంగారుపాళ్యం: పోలియో నిర్మూలనకు రెండు చుక్కలు వేయాలని సర్పంచ్ దీప్తి రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని గ్రామాల్లో పోలియో చుక్కలు పంపిణీ తుంబుకుప్పం ప్రాథమిక వైద్యులు లోహిత్ చెంగల్ రాయలు ఆధ్వర్యంలో నిర్వహించారు. పాలేరు గ్రామంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ పి రామచంద్రారెడ్డి పోలియో చుక్కలు వేశారు ఈ కార్యక్రమంలో సర్పంచులు వాణి ప్రియ శ్రీహరి ఉమాదేవి పలువురు వైద్యులు పాల్గొన్నారు.

గంగాధర నెల్లూరు : గంగాధర నెల్లూరు మండల కేంద్రంలో పల్స్ పోలియో కేంద్రాన్ని వైసీపీ హరిబాబు , స్థానిక సర్పంచ్ సుబ్రహ్మణ్యం యాదవ్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా గంగాధర నెల్లూరు పీహెచ్సీ డాక్టర్ దుర్గదేవి, మాట్లాడుతూ మండల పరిధిలో 3910 మంది కి పోలియో చుక్కలు అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ శ్రీనివాసులు అంగన్వాడీ కార్యకర్తలు ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

యాదమరి: మండలంలో పల్స్ పోలియో విజయవంతమైందని సిహెచ్ఓ లక్ష్మీనారాయణ తెలిపారు. 16 పోలియో చుక్కల కేంద్రాలు, ఇద్దరు రూట్ సూపర్వైజర్లు, ఒక మొబైల్ టీం, యాదమరి లో ట్రాన్సిట్ టీం ఏర్పాటు చేశారు. ఆదివారం సాయంత్రానికి యాదమరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 2361 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసి 99 శాతం కార్యక్రమాన్ని విజయ వంతం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మాధవరం సర్పంచ్ రవి, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

సదుం : మండల పరిదిలో 44 కేంద్రాలు, ఒక మొబైల్ వాహనం ద్వారా 3,408 మంది పిల్లలకు ఆదివారం పోలియో చుక్కలు వేసినట్లు డాక్టర్ గిరీషా తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన టార్గెట్ 3,520 పిల్లలకు 97 శాతం పిల్లలకు ఆదివారం సదుం లో పోలియో చుక్కలు వేసే కార్యక్రమం పూర్తి చేసినట్లు చెరుకు వారిపల్లి ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ గిరీషా తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రామకుప్పం: అంగవైకల్యం రాకుండా పల్స్ పోలియో చుక్కలను చిన్నారులకు తల్లిదండ్రులు తప్పనిసరిగా వేయించాలని ఎంపీపీ సుబ్రహ్మణ్యం, సర్పంచ్ మురళి పేర్కొన్నారు. ఆదివారం ప్రభుత్వ ఆసుపత్రిలో పల్స్ పోలియో చుక్కలను చిన్నారులకు వేయించారు. ఈ సందర్భంగా పురిటి బిడ్డ నుంచి ఐదు సంవత్సరాల లోపు ఉన్న చిన్నారులు మారముల గ్రామంలో ఉన్నా కూడా తనిఖీ చేసి పల్స్ పోలియో చుక్కలను వేయించాలని వైద్య సిబ్బందికి సూచించారు. కేంద్ర, రాష్ట్ర ఆదేశాల మేరకు పల్స్ పోలియో విధానంను తప్పనిసరిగా పాటించాలన్నారు. కార్యక్రమంలో నారాయణస్వామి, రవి, మణి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. భాస్కర్, నీలకంఠ, ఏ ఎన్ ఎం లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.


వ్యక్తిగత దూషణలు వద్దు

జిల్లా వైసిపీ మహిళా విభాగం మాజీ అధ్యక్షురాలు పివి గాయత్రిదేవి

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్ : ఎన్నికలవేళ రాజకీయ పార్టీల ప్రతినిధులు వ్యక్తిగత దూషణలు చేసుకోవద్దని చిత్తూరు జిల్లా వైసిపి మహిళా విభాగం మాజీ అధ్యక్షురాలు పివి గాయత్రీదేవి సూచించారు. ప్రస్తుత చిత్తూరు ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులుతో పొసగక గత నాలుగేళ్లుగా వైసిపికి దూరంగా ఉన్న పీవీ గాయత్రీదేవి అజ్ఞాతం వీడి ఆదివారం బయటకు వచ్చారు. ఈ క్రమంలో చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గం వైసిపి అభ్యర్థి ఎంసి విజయానందరెడ్డికి మద్దతుగా ఆమె తన 600 మంది అనుచరులు, అభిమానులతో కలసి చిత్తూరు నగరంలో భారీ స్కూటర్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ స్థానిక గిరింపేట నుంచి గాంధీసర్కిల్ మీదుగా కొంగారెడ్డిపల్లెలోని విజయానంద రెడ్డి కార్యాలయం వరకు నిర్వహించారు. అనంతరం ఆమె స్థానిక బీవీ రెడ్డి కాలనీలోని విజయానంద రెడ్డి స్వగృహంలో ఆయనను కలిశారు. ఈ క్రమంలో గాయత్రిదేవి ఆధ్వర్యంలో 400 మంది టిడిపి, జనసేన, బిజెపి, కాంగ్రెస్ కార్యకర్తలు వైసిపిలో చేరారు. వీరికి విజయానందరెడ్డి పార్టీ కండువాలను కప్పి ఘనంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా గాయత్రీదేవి మాట్లాడుతూ .. ఆయా రాజకీయ పార్టీల అభ్యర్థులు, నాయకులు, అనుచరులు, కార్యకర్తలు ఎన్నికల ప్రచారం సందర్భంగా వ్యక్తిగత దూషణలకు వెళ్ళవద్దని సూచించారు. అది మంచి సంప్రదాయం కాదన్నారు. అధికారంలో ఉన్న పార్టీ గత ఐదేళ్లలో తాము చేసిన మంచి పనులు, మరోసారి అందలం ఎక్కితే తాము ప్రజలకు ఏమి చేస్తామో తెలుపాలన్నారు. అధికారంలోకి రావాలనుకుంటున్న ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులు గతంలో తాము అధికారంలో ఉన్నప్పుడు అమలు పరిచిన పథకాలు, అభివృద్ధి పనులు తెలుపడంతో పాటు, మరోసారి అధికారంలోకి వస్తే ఎటువంటి అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తారోననే విషయాలను మాత్రం తెలపాలన్నారు. రానున్న ఎన్నికల్లో మరోసారి జగనన్న ముఖ్యమంత్రి చేయాలని, అదే క్రమంలో ప్రజా నాయకుడిగా ఎదిగిన ఎంసీ విజయానందరెడ్డిని చిత్తూరు ఎమ్మెల్యేగా చేయాలనే సంకల్పంతోనే తిరిగి వైసిపిలో క్రియాశీలకంగా పని చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. కాగా ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్ వైసిపి నాయకులు పాల్గొన్నారు.

మానవత్వం చాటిన వాలంటీరు

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండల కేంద్రంలోని నివాసం ఉన్న నజీర్ బాష నాలుగు రోజులుగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఆపరేషన్ నిమిత్తం తిరుపతి రియల్ హాస్పిటల్ అడ్మిషన్ ఆపరేషన్ చేసుకుని చికిత్స పొందు తున్నాడు. విషయం తెలుసుకున్న వాలంటీర్ అనిల్ తన సొంత ఖర్చులతో ఆసుపత్రికి చేరుకొని ప్రభుత్వం అందించిన పెన్షన్‌ను నజీర్ బాషాకు అందించారు. వారి కుటుంబ సభ్యులు వాలంటీర్లకు కృతజ్ఞతలు తెలిపారు.


పింఛన్ అందిస్తున్న వాలంటీరు

IN THE COURT OF THE PRL SENIOR CIVIL JUDGE,CHITTOOR
O.E.P.No. 4 of 2019
O.S.No. 261 of 2010

Betwen
K.M.Rajachandra Yadav ....D.Hr.
And
R.Prasad ....J.Dr

SALE NOTICE TO JUDGMENT DEBTOR

To
R.Prasad,
son of Subbarayadu,
residing at D.No.20-24,Naidu Buildings
Chittoor

Sir, Please take notice that the D.Hr has filed the above execution petition against you and the same is stands posted to **21.03.2024** for your service of notice onyou and you may appear at **10-30 A.M** before the above said court either in prson or through an Advocte, otherwise the matter will be decided exparte.

//By order of the Court//

Sd/- N.VISWANATHA REDDY
Advocate for D.Hr
Place: Chittoor, Date : 29-02-2024

IN THE COURT OF II ADDL JUNIOR CIVIL JUDGE,CHITTOOR
O.S.No. 737 of 2021
&
I.A.No. 506 of 2021
&
I.A.No. 507 of 2021
&
O.S.No. 737 of 2021

Betwen
Nakkallolla Jagadamma ...Petitioner/Plaintiff
And
Dalavai Santhamma & others ....Respondents/Defendants

NOTICE TO THE RESPONDENT NO.3/ DEFENDANT NO.3

Smt Jyothi W/o Parusurama Reddy also called as Balaji,
D/o Late Dalai Sankar Reddy,
Daughter-in-law of Gajendra Reddy,
residing at Jambugolampalli,
H/o Thalambedu,Chittoor District, AP
Tmplorary resident of
Smt Jyothi W/o Parasuram Reddy also called as Balaji,
D/o Late Dalavai Sankar Reddy,
Daughter-in-law of Gajendra Reddy,
D.No.21, 1st Floor, First Main,
Yadalam Nagar, Subramanyapura,
Bangalore-61

Take notice that the above suit filed for division of the plaint schedule properties and the petitions filed under the provisions, Order 32 Rule1 of CPC and Order 39 Rule 1 and 2 CPC are stands posted to **22-03-2024 at 10-30 A.M** for your notice and appearance before the above court. Therefore at your liberty to appear either in person or through an Advocate befor ethe above court on **22-03-2024 at 10.30 A.M** and raise objections if any, failing which the matter will be decided according to law.

Sd/- G.VASANTHA KUMAR
Advocate-Chittoor
Place: Chittoor, Date : 27-02-2024

IN THE COURT OF IX ADDL. DISTRICT JUDGE,CHITTOOR
G.O.P.No. 57 of 2024

Between
1.Hemalatha Katari W/o Late K.Praveen
Corporator, Ex-Mayor,
Chittoor Municipal Corporation
2.Minor Katari Kushal Mohan
S/o Late K.Praveen,
Student,
Minor 2nd Peititioner is rep. by his mother and natural guardian Hemalatha Katari
Both are residing at Door No.38-537,
Ganganapalle, Chittor Town and District.
...Petitioners
NIL ....Respondent

GENERAL NOTICE

As per the orders of the Hon'ble IX Addl. District Judge, Chittoor, I am giving this public notice to the general Public that 1st petitioner in the above case being the mother and natural guardian of her son Minor Hemalatha Kushal Mohan aged about 8 years has filed the above case seeking permission to sell the schedule property mentioned hereunder for the welfare and benefit of the Minor 2nd Petitioner. If anybody has any claims or objections over the property mentioned hereunder shall appear before the said court on **19-03-2024 at 10-30 A.M** and file your objections if any, otherwise the court will pass appropriate orders.

SCHEDULE

Chittoor District-Chittoor Sub District-Chittoor Mandal- Chittoor Corporation - 64 Iruvaram Revenue Accounts- Sy.No.210-3 - The Chittoor Press Club Journalist Mutually Aided Co-operative House Buding Society Limited- Plot No.34 the vacant site following boundaries and measuring details given below.
Boundareis : East: Society Land , West: 20 ft Link Road, North: Plot No. 33, South: Plot No.35.
Measurements :
East-West:Northern side 40 sq.ft,
North-South: Eastern side 33.33 sq.ft
Western side 271/2 Sq.ft

Sd/- K.BALACHANDRA
Advocate for the Petitioners